# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

**సామాన్యుడి అస్త్రం బాల్కొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అని పంచాయతీ రాజ్ , శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి ధనసరి సీతక్క అన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో బాగంగా మెండోర మండలం గ్రామాలలో పర్యటించి సావెల్ గ్రామంలో 2.15 కోట్లతో మంజూరు అయిన సావెల్ నుంచి తడపాకల్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకముందు మండలంలోని చాకిర్యాల్ , కోడిచెర్ల , సావెల్ గ్రామాలలో అధికారులు కాంగ్రెస్ నాయకులు , ప్రజా ప్రతినిధులు , గ్రామ సర్పంచ్ లు , మహిళలు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. సావెల్ గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం స్వీకరించారు. బిటి రోడ్డు శంకుస్థాపన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమ అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు కొనగుతుందని అన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కారానికి స్థానిక అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మానిటరింగ్ చేస్తూ అభివృద్ధికి పాటుపడుతామని గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. శంకుస్థాపన చేసిన బిటి రోడ్డు పనులు అధికారులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తా ముందు మనకు గోదావరి పుష్కరాలు వస్తున్నందున బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి మా దృష్టికి తీసుకొచ్చిన ప్రకారం గ్రామంలో మిగిలిన రోడ్లు , పుష్కర ఘాట్ రోడ్లు మరియు పుష్కరఘాట్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మేడారం జాతర లో క్యాబినెట్ సమక్షంలో సమీక్షించిన గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న పుష్కరఘాట్ అభివృద్ధి పనులతో పాటు సావెల్ పుష్కరఘాట్ అభివృద్ధి లిస్ట్ లో చేర్చి సావెల్ గ్రామం పుష్కరఘాట్ అభివృద్ధి కి నిధులను మంజూరు చేస్తామని దానికి సంబంధించిన పూర్తి నివేదికలు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మహిళలు అభివృద్ధికి పాటుపడుతూ ఆర్థికంగా ఎదగాలి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల ఆధ్వర్యంలో అందిస్తున్న నిధులను వినియోగించుకుని కుట్టు మిషన్ లు , బిసినెస్ లు , షాప్ లు పెట్టుకుని మహిళలు మీ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో గానీ మహిళా సంఘాలలో గాని మహిళల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తుందని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు రానివారికి కూడా ఇండ్లు మంజూరు చేస్తామని ఏ విధంగా చూసినా మహిళలు అభివృద్ధి చెంది



కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడిగిన వెంటనే రోడ్లకు , పుష్కరఘాట్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు హామీ ఇచ్చిన సీతక్క బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ లు , తహసిల్దార్ లు , అధికారులు , రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి , వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి , సావెల్ గ్రామ సర్పంచ్ కంచు శ్యామల ముత్యం , ఉప సర్పంచ్ చిట్యాల రాజ్ కుమార్ , గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు , నాయకులు , గ్రామాల సర్పంచ్ లు , ఐకేపీ అధికారులు , మహిళలు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందించిన కారోబర్ లులి

**సామాన్యుడి అస్త్రం బాల్కొండ :** మెండోరా మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కారోబర్ లు మర్యాదపూర్వకంగా పంచాయతీ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క ను కలిసి వారి సమస్యలపై వినతి పత్రం అందించారు. కారోబర్ ల కు ఉద్యోగ భద్రత కల్పించి అర్హులుగా ఉన్న బిల్ కలెక్టర్ లను అసిస్టెంట్ గ్రామ పంచాయతీ సెక్రటరీలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఇట్టి సమస్యలపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని కారోబర్ ల యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబర్ ల జిల్లా అధ్యక్షులు రంజిత్ గౌడ్ ,గుర్రపు రాజేశ్వర్ లు , జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్పీ చిన్నయ్య మరియు వివిధ మండలాల కారోబార్లు పాల్గొన్నారు.



## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకానికి అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి



**సామాన్యుడి అస్త్రం బాల్కొండ :** మెండోరా మండల కేంద్రంలో అర్హులు ఆయన ఇంటి యజమాని మరణించిన కుటుంబీకులు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ లక్ష్మణ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలకు సమావేశం నిర్వహించి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు , దరఖాస్తులపై అవగాహన కల్పించారు. 1-4-2017 తేదీ తరువాత కుటుంబ యజమాని మరణించిన కుటుంబాలు ఈ పథకానికి అర్హులుగా పరిగణించబడతారని తెలిపారు. విడో పెన్షన్ తీసుకుంటూ 60 సంవత్సరాలు దాటిన వారు మరియు ఆమ్ ఆద్మీ , ఆపదబంధు తీసుకుంటున్న వారు ఈ పథకానికి అర్హులు కారు అని తెలిపారు. మిగతా ఎటువంటి పథకాలు తీసుకున్నా ప్రతీ ఒక్కరు ఈ పథకానికి అర్హులే అని తెలిపారు. ఇట్టి పథకానికి దరఖాస్తులు చేసుకునే వారు సంబంధిత దరఖాస్తు ఫారాలు నింపి పంచాయతీ కార్యదర్శి వద్ద అప్లికేషన్ లు అందించాలని , దరఖాస్తు ఫారాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హులుగా ఉండి దరఖాస్తులు చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం 20 వేయిల రూపాయలు అందిస్తుందని అర్హులుగా ఉన్న కుటుంబాలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు లేక డోలిమోతలో మృతి చెందిన గిరిజన యువతి

**చిట్టం జ్యోతి మరణానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం**

**కుటుంబానికి ₹10 లక్షల పరిహారం చెల్లించాలి : ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** రహదారి సదుపాయం లేక, సమయానికి వైద్య సేవలు అందక డోలిమోతలో తరలిస్తుండగా గిరిజన యువతి మృతి చెందడం అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బూర్జ పంచాయితీ సులిపకని గ్రామానికి చెందిన చిట్టం జ్యోతి మృతి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం (21.01.2026) మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జ్యోతి ఒక్కసారిగా కళ్లు తిరిగి కుప్పకూలిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చినా, అది అందుబాటులోకి రాకపోవడంతో గ్రామస్తుల సహకారంతో సులిపకని గ్రామం నుంచి మజ్జివలస వరకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరాన్ని డోలిమోతలో తరలించాల్సి వచ్చిందన్నారు. దాదాపు రెండున్నర గంటల పాటు ఎదురుచూసినా అంబులెన్సు రాకపోవడంతో మార్గమధ్యలోనే జ్యోతి ప్రాణాలు విడిచిందని వాపోయారు. సమాచారం అందుకున్న వెంటనే ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణరావు కుటుంబాన్ని పరామర్శించి, సంఘటన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, “సమయానికి వైద్యసేవలు అందించి ఉంటే జ్యోతి బతికేది. రహదారి సదుపాయం లేకపోవడం, అంబులెన్సు రాకపోవడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే” అని స్పష్టం చేశారు. ఈ సంఘటనను ప్రభుత్వ హత్యగా అభివర్ణించిన ఆయన, జ్యోతి మృతికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. మృతురాలి కుటుంబానికి తక్షణమే ₹10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సులిపకన్, ఎగ సల్తంగి, దిగ సల్తంగి, కొండైపాడు, సొంటారిపాడు గ్రామాలకు వెంటనే తారు రోడ్డు సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా రోజూ ఎక్కడో ఒకచోట డోలిమోత ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, అయినా ప్రభుత్వానికి ఇవి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. “డోలిమోతలు లేని గిరిజన ప్రాంతం నిర్మిస్తాం” అంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాలు కేవలం మాటలకే ఇకనైనా ప్రచారాలను ఆపి, రహదారి సదుపాయం లేని గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారులు, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలకు దిగక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజారావు, గోపాల్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** కీర్తిశేషులు దేగల సత్తయ్య జ్ఞాపకార్థం వారి కూతురు లత మనుమరాలు మనుమడు రక్షిత లిఖిత సంజన సాయి గారు జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద మహా అన్న సమర్పణ చేసి ఘనంగా తమ తండ్రిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ చేసిన గౌరవకొండ సక్కుబాయి కి ధన్యవాదాలు తెలియజేశారు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్





వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పందుగ నరేష్, బింగి నరసింహులు, ఎండి అప్రోజు ఎండి యాకూబ్ కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ లో జరుగు భారీ బహిరంగ సభ సభను జయప్రదం చేయండి

**ఐద్వా జనగామ జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య**

**సామాన్యుడి అస్త్రం జనగామ** హైదరాబాద్ లో ఈనెల 25 నుండి 28వ తేదీ లో జరుగు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో మైనార్టీ కాలనీలో ఐద్వాజెండా జిల్లా కమిటీ సభ్యురాలు చింతల శ్రీలత ఆవిష్కరించారు పట్టణంలో ఐద్వా జిల్లా నాయకత్వం కార్యకర్తలు బహిరంగ సభ పోస్టర్లను వేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఇ ర్రి అహల్య పాల్గొని మాట్లాడారు పోరుగడ్డ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో జరుగు 14వ జాతీయ మహాసభల సందర్భంగా ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందన్నారు మహాసభలు జయప్రదం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జండా ఆవిష్కరణలు పోస్టర్ ఆవిష్కరణ బెలూన్స్ ఎగరవేయడం వివిధ రూపాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు జాతీయ సంఘం ఐద్వా మహిళల్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి కొన్ని విజయాలను సాధించింది అన్నారు ఆస్తి



హక్కు చట్టం గృహహింస నిరోధక చట్టం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం రాష్ట్ర మహిళా కమిషన్ వరకట్న నిరోధానికి ఐపిసి 490 ఏ సెక్షన్ ఆడపిల్లల భ్రూణ హత్యల నిరోధక చట్టం పి ఎన్ డి టి యాక్ట్ కనీస వేతన చట్టం అనేక విజయాలు సాధించిందన్నారు మహిళలపై పెరుగుతున్న హింస అణిచివేతలకు వ్యతిరేకంగా మహిళలను చైతన్యం పరచడం కోసం జరుగుచున్న భారీ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి అధ్యక్షురాలు బి రమాదేవి ముషపట్ల జయ ఎర్ర రజిత బిట్ల లక్ష్మి రేణుక లక్ష్మి శ్యామల మహిళలు పాల్గొన్నారు

## ఇల్లందకుంట మండలానికి నూతన ఎంఆర్వో

**గ్రామాభివృద్ధికి సహకరిస్తానని హామీ**



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎంఆర్వో బి. భాస్కర్ ని చిన్నకోమటిపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మూడెడ్ల కుమారస్వామి, ఉపసర్పంచ్ చిట్ల వినీత శ్రీనివాస్, విలేజ్ సెక్రటరీ సంజీవ్‌తో పాటు మూడెడ్ల సుమన్, సురేష్‌లు ఎంఆర్వోను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎంఆర్వో బి. భాస్కర్ మరియు సర్పంచ్ మూడెడ్ల కుమారస్వామి చిన్నకోమటిపల్లి గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి అంశం, అలాగే చిన్నకోమటిపల్లిలో పరిష్కారం కావాల్సిన రెవెన్యూ సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామ ప్రజల సమస్యల పట్ల ఎంఆర్వో సానుకూలంగా స్పందిస్తూ, స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి అధికార యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధిపై సానుకూల వాతావరణం నెలకొనడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## విద్యుత్ సమస్యలపై ప్రజాబాట కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ పట్టణంలో ఎక్కడైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని జనగామ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రజలకు సూచించారు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జనగామ టౌన్2 సెక్షన్ సిబ్బందితో కలిసి ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ధర్మకంచ వాడ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన వార్డు సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో నేరుగా మాట్లాడి వారి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న ప్రాంతాల్లో అవసరమైన చర్యలు తీసుకుంటామని, తుప్పు పట్టిన పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు అలాగే లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఎ డి ఇ వేణుగోపాల్, జనగామ టౌన్2 సెక్షన్ ఎఇ పులి చంద్రమోహన్, ఎస్ ఎల్ ఐ నరేందర్, లైన్ ఇన్‌స్పెక్టర్ హనుము, లైన్మెన్ బిక్షపతి, మహేందర్, ఎ ఎల్ ఎం ఎ ఎల్ ఎం అశోక్, వీరేష్, ప్రవీణ్, శ్రీను, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆశీస్సులతో పాడేరులో తెలుగుదేశం రాజకీయ శంఖారావం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరవేయాలని నాయకులకు పిలుపు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు పట్టణంలోని ప్రసిద్ధ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో రాజకీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం జరిగింది. ఏపీ టూరిజం డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు, జిల్లా సహకార సంస్థ మార్కెటింగ్ చైర్మన్ కోట్ని బాలాజీతో కలిసి మోదకొండమ్మ అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వాముల ఆశీస్సులు కూడా స్వీకరించారు. ఆలయ దర్శనం అనంతరం నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన కోట్ని బాలాజీ, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా టీడీపీ జెండా ఎగరాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాశి మణికుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటగుల్లి సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సురేష్, యూనిట్ ఇంచార్జ్ మూర్తి బాబు, బీసీ సెల్ నాయకుడు కొణతాల ప్రశాంత్, బీజేపీ నాయకుడు సల్ల రామకృష్ణ, టీఎన్‌ఎస్‌ఎఫ్ వినోద్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాడేరు నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. మోదకొండమ్మ ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికల్లో విజయం ఖాయమనే ధీమా నాయకుల్లో స్పష్టంగా కనిపించింది.

